## రాజీనామాలను కొనసాగిస్తున్న వాలంటీర్లు.

**ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో తమ రాజీనామా పత్రాలను చూపుతున్న వాలంటీర్లు.**



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని ఆయా గ్రామ సచివాలయం నుంచి రాజీనామాలను వాలంటీర్లు కొనసాగిస్తున్నారు. శనివారం రుద్రవరం సచివాలయం 1 పరిధిలో 5 మంది, రుద్రవరం సచివాలయం 2 పరిధిలో 1, రుద్రవరం సచివాలయం 3 పరిధిలో 1, నరసాపురం సచివాలయం పరిధిలో 6, ఆర్ నాగులవరం సచివాలయం పరిధిలో 2, మందలూరు సచివాలయం పరిధిలో 9, ఆలమూరు సచివాలయం పరిధిలో 13, మంది చొప్పున 39 మంది వాలంటీర్లు ఎంపీడీవో రామచంద్ర కు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలవల్ల వాలంటీర్ ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నట్లు వాలంటీర్లు తెలిపారు.

## ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలి

**.1 ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న పిడి రామచంద్రారెడ్డి.**
**2 ఉపాధి పనుల ప్రదేశంలో నీడ, త్రాగునీరు తదితర వసతుల గురించి పరిశీలిస్తున్న పిడి.**





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని నంద్యాల జిల్లా ఉపాధి హామీ పథకం పిడి రామచంద్రారెడ్డి ఉపాధి సిబ్బందికి సూచించారు. శనివారం రుద్రవరం సచివాలయం పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపని వద్ద నీడ మరియు త్రాగునీరు, ప్రథమ చికిత్స బాక్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తదితర వసతులను కల్పించాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఉదయం5,30 గంటల నుంచి 10,30 గంటలలోపల ఉపాధి పనులు ముగించుకుని వెళ్ళవలసినదిగా కూలీలకు సూచించారు. ఆయన వెంట ఈసీ సుబ్బన్న, క్షేత్ర సహాయకుడు సైమోను తదితరులు ఉన్నారు.

## శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామికి ఘనంగా పూజా కార్యక్రమాలు.

**పూజలు నిర్వహిస్తున్న భక్తులు.**

నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల కేంద్రం రుద్రవరం, అప్పనపల్లి గ్రామాల ప్రధాన రహదారి సమీపంలో వెలిసిన శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి కుంకుమార్చన, ధూప దీప నైవేద్యాలతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి నంద్యాల జిల్లాలోని పలు మండలాల నుంచి భక్తులు వందలాదిగా తరలివచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి హాజరైన వందలాది మంది భక్తులకు దాతలు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింగతల మధుసూదన రెడ్డి, ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాల ఈడిగ నరసింహులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ పరిదిలో 08 చోట్ల దొంతనానికి పాల్పడ్డ ముద్దాయిలు అరెస్ట్.



- జిల్లాలకు అలవాటుపడి దొంగతనాలు చేసినట్లుగా గురింపు.
- 29 తులాల బంగారం,03 కేజీల వెండి,03 లక్షల నగదు స్వాదినం.
- జిల్లా ఎస్పీ కె . రఘువీర్ రెడ్డి.

కోవెలకుంట్ల / శ్రీ ప్రస్థానం న్యూస్, ఏప్రిల్, 20 :- గత కొంతకాలంగా ఆళ్లగడ్డ సబ్ డివిజన్ కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ పరిదిలో పలు చోట్ల దొంగతనాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయుచుండగా కర్నూలు రేంజ్ డి ఐ జి సి.హెచ్ విజయరావు పర్యవేక్షణలో నంద్యాల జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డి ఎస్ పి షేక్ షర్ఫుద్దిన్ సూచనలతో కోవెలకుంట్ల ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆద్వర్యంలో ప్రత్యక బృందాలను ఏర్పాటుచెయ్యడం జరిగింది.పోలీసులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానమును ఉపయోగించి ముద్దాయిల యొక్క ఖచ్చితమైన సమాచారమును కనుగొనడం జరిగిందని అన్నారు పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముద్దాయిలు ౦1) నటువ.దుష్యంత్ (23) తండ్రి పేరు నటువ శివరాం, ౦2 )చికిరిసోని గురప్ప (23) తండ్రి పేరు నాగరాజు. ౦3) అల్లం. శ్రీకాంత్ (23) తండ్రి పేరు అల్లం సిద్దయ్య, ౦4) మనేపాటి.ఇజిత్ కుమార్ ( 23)తండ్రి పేరు నాగన్న, ౦5) బత్తుల విజయ కాంత్(30) తండ్రి పేరు దేవా వరప్రసాద్ గా గుర్తించి కోవెలకుంట్ల పరిసర ప్రాంతాలలో సంచారం చేస్తూ న్నట్లు సమాచారం అందడంతో సి ఐ మరియు ఎస్ ఐ వారి సిబ్బందితో చాక చాఖ్యముగా శనివారం నాడు అరెస్ట్ చేయడంజరిగింద తెలిపారు . వారిని విచారించగా వారు గత 2 సంవత్సరంల నుండి కూడా మద్యం త్రాగుడు, పేకాట, క్రికెట్ బెట్టింగ్ ఆడటం వంటి చెడు అలవాట్లు కు బానిసై డబ్బులకోసమని కోయిలకుంట్ల టౌన్ మరియు చుట్టుప్రక్కల గ్రామాలలో రాత్రి మరియు పగలు సమయములో 08 దొంగతనలు చేసినట్లుగా ఒప్పుకోవడం జరిగింది.తాళములు వేసిన ఇండ్లను ఎన్నుకొని తాళాలు పగులగొట్టి డబ్బులు, బంగారు మరియు వెండి,నగదు మొదలగునవి దొంగతనము చేశారు. పై ముద్దాయిలు అందరూ కలసి జల్సా నిమిత్తము బయట ప్రదేశాలకు పోవాలని మాట్లాడుకోనుచుండగా పై వారిని పట్టుకొని విచారించగా వారు కోయిలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాలలో దొంగతనాము చేసినారని విచారణలో ముద్దాయిలు తెలియడము జరిగింది. పై కేసులలో ప్రతిభ కనపరచిన కోవెలకుంట్ల ఇన్స్పెక్టర్ రా.జయచంద్ర ,సబ్ ఇన్స్పెక్టర్ లు వరప్రసాద్,రాజ్ కుమార్,కానిస్టేబుల్స్ మాలిక్,లియాజ్,అంజనప్ప,హోంగార్డ్స్ బాబు రామయ్య,మహేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# సంక్షేమాభివృద్ధి పాలనకు మద్దతివ్వండి....!





ఏప్రిల్ 20 శనివారం కుక్కునూరు (ప్రస్థానం న్యూస్) నాడు కుక్కునూరు మండలం పరిధిలోని వింజరం పంచాయితి, మాధవరం పంచాయితీ, ధామరచర్ల పంచాయితీల పరిధిలో స్థానిక ప్రజా,ప్రతినిధులు పార్టీ శ్రేణులులతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యాలక్ష్మి ముందుగా వింజరం పంచాయితీ పరిధిలో వైస్ ఎంపీపీ.1 తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాలరాజు రాజ్యాలక్ష్మి కి గిరిజన కురకొమ్ము కళనృత్యాలతో, డప్పు వాయిద్యాలతో, డీజే సౌండ్స్ తో, పూలవర్షం కురిపించి జై తెల్లం రాజ్యాలక్ష్మి అంటూ ఘనస్వాగతం పలికారు.అనంతరం వారు భారీ బైక్ ర్యాలీ మధ్య, జనసంద్రోహంతో, రోడ్లు అన్ని కిక్కిరిసిపోయేవిధంగా ప్రచారరాధంతో రోడ్డుషో నిర్వహించి ప్రతిఇంటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు.అనంతరం జగనన్న ఐదేళ్ళ పాలనలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రతి గడపకు చేసిన మేలును, మంచిని వివరించి మరొక్కసారి రాజ్యాలక్ష్మి బాలరాజు గారిని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుచర్లపాటి నర్సింహారాజు, ఎంపీపీ చేబ్రోలు గీతవాణి, జడ్పీటీసీ కుంజ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ.1 తాండ్ర రాజేష్, వైస్ ఎంపీపీ.2 గాడిద రామచంద్ర, వింజరం సర్పంచ్ జగిడి బాలరాజు, కుక్కునూరు సర్పంచ్ రావు మీనా వినోద్, ఏ మ్ సి డైరెక్టర్ గంగులా రమణారెడ్డి, ఛీరవల్లి పంచాయితీ కన్వీనర్ గంజి రాజేష్, ధామరచర్ల పంచాయితీ కన్వీనర్ గుర్రం రమేష్, యూత్ అధ్యక్షుడులు రాయి రవీంద్రకుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, మండల నాయకులూ, కార్యకర్తలు, వివిధ అనుభంద సంఘాల అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వినర్స్, జేసియస్ కన్వినర్స్, గ్రామా సచివాలయం కన్వినర్స్ ,గృహాసరధులు తదితరులు అధికాసంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్నకు బాసటగా నిలుద్దాం...గంగుల అవంతిక రెడ్డి..



దొర్నిపాడు,ఏప్రిల్: 20, శ్రీ ప్రస్థానం న్యూస్ :- పేద ప్రజల అభ్యున్నతికి అహర్నిశీయలు శ్రమిస్తున్న వైఎస్.జగన్ మోహన్ రెడ్డి,నీ మరోక సారి ముఖ్యమంత్రి చేసేందుకు ఓటు ద్వారా మద్దతు తెలిపి బాసటగా నిలుద్దామని ఆళ్లగడ్డ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల విజేంద్రా రెడ్డి,సోదరీ అవంతిక రెడ్డి, ఓటర్లను కోరారు...శనివారం నాడు మండల పరిధిలోని బుర్రారెడ్డి పల్లె, రామచంద్రా పురం గ్రామాల్లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే సోదరి అవంతిక రెడ్డి,ఎంపిపి గోపవరం అమర్నాథ్ రెడ్డి, జెడ్పీటీసీ శకుంతల రెడ్డి,సచివాలయం కన్వీనర్ శ్రీపతి ప్రసాద్, మాజీ సర్పంచ్ తలారి చౌడయ్య,లతో పాటు కలసి ఫ్యాన్స్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.. తొలుత గ్రామ వైసిపి నాయకులు,ప్రజలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆమెకు హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలుకుతూ సాదరంగా గ్రామానికీ ఆహ్వానించారు ఈ సందర్భంగా అవంతిక రెడ్డి, మాట్లాడుతూ టిడిపి నాయకులు గ్యారెంటీ వారెంటీ లేని మోసపూరిత మైనా హామీలతో ఓటర్లను ఆకర్షించేందుకు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకూ వివరించారు.. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోరి అర్హతే ప్రామాణికంగా తీసుకొని ఎక్కడా కూడా అవినీతికి తావ్వివ్వ కుండా నేరుగా లబ్ది దారుల ఇళ్ళ వద్ద కే సంక్షేమ పథకాలు అందించి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపే సంక్షేమ రథ సారథి సి. ఎం.జగనన్న ను మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని.. అందుకు అనుగుణంగా మీరందరూ కూడా ఓటు హక్కు వేసి రాష్ట్ర స్థాయిలో వైసిపినీ అత్యధిక స్థానాల్లో గెలిపించాలని కోరారు .. అలాగే ఆళ్లగడ్డ వైసిపి అభ్యర్థి గంగుల విజేంద్రా రెడ్డి, నంద్యాల ఎంపీ.అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, లను రెండు ఫ్యాన్ గుర్తులకు ఓటు హక్కు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గోపవరం అమర్నాథ్ రెడ్డి, జెడ్పిటిసి శకుంతల రెడ్డి, యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ భూమా చెంచి రెడ్డి, కొండా పురం గ్రామ సర్పంచ్ పి. మాధవి లత, భూమా శ్రీనివాస రెడ్డి,మండల సచివాలయం కన్వీనర్ శివా రెడ్డి, గ్రామ సచివాలయం కన్వీనర్లు శ్రీపతి ప్రసాద్,పి.శివ శంకర్ రెడ్డి, గ్రామాల్లోని వైసిపి నాయకులు కాక నూర్ మనోహర్ రెడ్డి, బి. లక్ష్మి కాంతం రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, రమణా రెడ్డి, దొన పూడి దయానంద రావు, తలారి ప్రసాద్,వైసిపి కార్యకర్తలు పాదం శీను,శ్రీధర్ రెడ్డి,బత్తుల నాగరాజు, బత్తుల కృష్ణయ్య, శ్రీను,విజయ్, చాకలి సుబ్బయ్య, గోసుల శ్రీములు, సాలే రమణ,. వుచ్చుబైగారి వాహబ్ బాషా, బోయ బాల హుస్సేనీ, ఆర్.సుబ్బయ్య, బాల హుస్సేనీ, మదు చంద్ర శేఖర్, మరియు ప్రజలు పాల్గొన్నారు...



# వాలంటీర్ రాజీనామా..

**ఎంపీడీఓ.కు రాజీ నామ లేఖ అందచేత**

దొర్నిపాడు,ఏప్రిల్:20, శ్రీ ప్రస్థానం న్యూస్:- మండల కేంద్రమైనా దొర్నిపాడు -1 గ్రామ సచివాలయంకు సంబందించిన క్లస్టర్ -11 గ్రామ వాలంటీర్ పగిడాల నాగరాజు, తమ వ్యక్తి గత కారణాల దృష్ట్యా స్వచ్ఛందగానే శనివారము రాజీ నామ చేశారు.. ఈ మేరకు మండల ఎంపీడీఓ.పి.వి.సుబ్బా రెడ్డి,కి పగిడా ల నాగరాజు, తమ రాజీ నామ పత్రాన్ని అందజేశారు...

## డీజే సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధం..

**ఎస్ఐ నిరంజన్ రెడ్డి.**



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని అన్ని గ్రామాలలో డీజే సౌండ్ సిస్టంను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో పెళ్లిళ్లకు గాని, ఫంక్షన్లకు గాని, ర్యాలీలకు గానీ డీజే సౌండ్ సిస్టమును వినియోగించిన యెడల అటువంటి వారిపైన ఎం సి సి కేసులు నమోదు చేయబడునని కావున ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి శాంతి భద్రతల పట్ల విఘాతం కలిగించకుండా సహకరించాలని ఆయన కోరారు.

## ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి... ఎస్ఐ నిరంజన్ రెడ్డి.





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మన రాష్ట్రంలో త్వరలో జరగబోయే శాసనసభ, అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ నిరంజన్ రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని పెద్దకంబలూరు గ్రామంలో ఎస్ఐ పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ఎన్నికలలో ఎలాంటి గొడవలు చేసుకోకుండా ఉండాలని అలాగే అందరూ తప్పనిసరిగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను పాటించాలని తెలియజేశామన్నారు.

## ఓటు వినియోగంతోనే దేశాఅభివృద్ధి



శ్రీ ప్రస్థానం-గడివేముల :- ఏప్రిల్ 21 :- ఓటు వినియోగంతోనే దేశాభివృద్ధి సాధిస్తుందని ఎంపీడీవో శివరామిరెడ్డి అన్నారు. ఎన్నికల సమీప వేళ ఓటు హక్కు వినియోగంపై గ్రామ ప్రజల్లో చైతన్య కలిగించేందుకు శనివారం ఆయన మండల పరిధిలోని కోరటమద్ది గ్రామంలోఓటరు చైతన్య యాత్ర నిర్వహించారు.ఏ ఈ ఎస్ ఎస్ టి మరియు ఇతర సచివాలయ ఉద్యోగులు సిబ్బంది నూతన ఓటర్లతో కలిసి ఆయన గ్రామంలో ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు దేశ తలరాతను మారుస్తుందనీ, ఓటు హక్కు వినియోగంపై యువత ముందుకు వచ్చి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

## వైసిపి పార్టీ కి రాజోలు లో భారీ షాక్

రాజోలు,వైసిపి పార్టీ కి రాజోలు లో భారీ షాక్ తగిలింది. సఖినేటిపల్లి మండలం అప్పనరామునిలంక గ్రామం లో మాజీ సర్పంచ్ బర్రె శ్రీను అద్వర్యం లో రాజోలు నియోజకవర్గం లో అనేక గ్రామాల సంభంధించిన అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికీ చెందిన మహిళలు, యువకులు, నాయకులతో పాటు, ఎస్సీ సామాజిక వర్గం మరియు ,బీసీ సామాజిక వర్గానికీ చెందిన వారితో కలిసి సుమారు 700 మంది వైసిపి పార్టీనీ వీడి జనసేన టీడిపి బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్ధి దేవ వరప్రసాద్ సమక్షంలో జనసేన పార్టీ లో చేరారు× వీరికి దేవ వరప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మత్యకార విభగా అద్యక్షులు బొమ్మిడి నాయకర్, సినీ నిర్మాత బన్ని వాసు, మరియు కూటమి పార్టీల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757